విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA






# సవాళ్ళు ఎదుర్కొంటున్న పోస్టల్ శాఖ

- పోస్టల్ వర్కర్స్ అమూల్య సేవలు
- దేశవ్యాప్తంగా 1.55 లక్షల పోస్టాఫీసులు
- 4.04 లక్షలకు పైగా పోస్టల్ సిబ్బంది



మన వార్త ఎండకు భయపడక, వానకు జడవక, చలికి బెదరక, ప్రకృతి ప్రకోపాలను ఎదిరిస్తూ తన వృత్తిని నిబద్ధతతో నిర్వహించే శ్రామికువర్గాల్లో ప్రముఖ సేవకులుగా కీర్తించబడుతున్నారు నిశ్శబ్ద శ్రామిక పోస్టల్ సిబ్బంది. అనాదిగా దూరాలను చెరిపేస్తూ, ఉత్తరప్రత్యుత్తరాలను బట్వాడా చేస్తూ, ప్రతి రోజు 10 – 15 కిమీలు తమకు కేటాయించిన జనావాసాల్లో కలియతిరుగుతూ, ఇంటిల్లిపాది ఎదురు చూసే ఇష్టమైన అతిథిగా అవిశ్రాంత సేవలు అందిస్తున్న పోస్ట్‌మ్యాన్, పోస్టల్ సిబ్బంది కృషిని గుర్తించి కృతజ్ఞతలు తెలియజేయడానికి వేదికలుగా 1997 నుంచి ప్రతి ఏట 01 జూలై రోజున ప్రపంచ దేశాలు “జాతీయ పోస్టల్ కార్మికుల దినం (నేషనల్ పోస్టల్ వర్కర్స్ డే)” పాటించుట ఆనవాయితీగా మారింది. అమెరికాలో ప్రారంభమైన ఈ వేడుకలు ప్రపంచ దేశాలకు విస్తరించి, ఆయా దేశాల పోస్టల్ కార్మికులను/సిబ్బందిని ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ తమ కృతజ్ఞతలను ప్రకటించడానికి జాతీయ పోస్టల్ వర్కర్స్ దినం ఉపయుక్తం అవుతున్నది. పోస్టల్ వర్కర్స్ అమూల్య సేవలు:పోస్టల్ సిబ్బంది అమూల్య సేవలను ప్రస్తుతించడం, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించడం, అంకితభావంతో వారు నిర్వహించే విధుల్లో నవ్యతను జోడించడం, ప్రజల్లో వారి పట్ల సహానుభూతిని ప్రకటించడం, సమాజాభివృద్ధిలో భాగం కావడం, మెరుగైన పని తీరుకు ఆధునిక వనరులను కల్పించడం లాంటి లక్ష్యాలతో జాతీయ పోస్టల్ వర్కర్స్ దినం నిర్వహించుట జరుగుతున్నది. సకాలంలో ఉత్తరాలను గమ్యస్థానాలకు చేర్చడం, మన ఇంటి గడప వరకు పార్సల్స్‌ను మోసుకురావడం, మనీ ఆర్డర్స్ పంపిణీ చేయడం, రిజిస్టర్డ్ లెటర్స్, ఇన్సూర్డ్ కవర్ల పంపిణీ లాంటి ఉత్తమ సేవలను విపత్తులకు ఎదురీది విధులనునిర్వహించడం మన పోస్టల్ సిబ్బందికే సుసాధ్యం అయ్యింది.

# హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి

- ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్‌టైల్ పార్క్‌కు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండాలి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ను అభివృద్ధి చేయండి
- వరంగల్ అభివృద్ధికి సహకారం అందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం
- సీఎం రేవంత్‌రెడ్డి



హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హన్మకొండ కలెక్టరేట్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం సమీక్షిస్తున్నారు. నగరాభివృద్ధికి సంబంధించి ఇన్‌చార్జి మంత్రి ప్రతీ 20రోజులకోసారి సమీక్ష నిర్వహించాలన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌పై సైతం సమీక్షిస్తున్నారు. సీఎస్‌తో పాటు డీజీపీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్‌టైల్ పార్క్‌కు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నాలాలు ఆక్రమణలకు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వరంగల్‌లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

# అంజన్నను దర్శించుకున్న పవన్ కల్యాణ్



**మన వార్త** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్‌కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్‌ను చేసేందుకు స్థానికులు భారీగా ఆలయానికి తరలివచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి రోడ్డుమార్గంలో శనివారం ఉదయం ఆయన కొండగట్టుకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయనకు దారి పొడవునా అభిమానులు ఘనస్వాగతం పలుకుతున్నారు. ముందుగా హైదరాబాద్ శివారులోని తుర్కపల్లిలో పవన్ కల్యాణ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చారు.తుర్కపల్లి నుంచి బయల్దేరిన తర్వాత సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి వద్ద కూడా జనసేన అధినేతకు ఘన స్వాగతం లభించింది. అక్కడ పవన్ కల్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు అందించిన వీరఖడ్గంతో ఆయన ఫొటోలకు పోజులిచ్చారు. అనంతరం అభిమానులకు అభివాదం చేసుకుంటూ కొండగట్టుకు బయల్దేరి వచ్చారు. ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు నిష్టతో ఈ దీక్షను పాటించనున్నారు. ఈ క్రమంలోనే తమ ఇలవేల్పు అయిన కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, గత ఏడాది ఎన్నికలకు ముందు ప్రచారం మొదలుపెట్టిన పవన్ కల్యాణ్.. తన వారాహి ప్రచార రథానికి కొండగట్టులోనే ప్రత్యేక పూజలు చేయించారు.

# బాలికపై అత్యాచారం..

## ఆర్మీ జవాన్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష





- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాలు
- ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా న్యాయస్థానాలు పెండింగ్లో ఉన్న కేసులను కూడా పరిష్కరించాలి
- మహిళా సంఘాల డిమాండ్

హైదరాబాద్ : సాధారణంగా ఆర్మీ అంటేనే ప్రతి ఒక్కరికి అపారమైన అభిమానం ఉంటుంది. అలాంటి ఆర్మీ వృత్తిలో ఉన్న ఒక జవాన్‌కు సికింద్రాబాద్ కోర్టు 20 ఏళ్ల పాటు జైలు శిక్ష విధించింది. 2017లో సికింద్రాబాద్లో ఉన్న ఒక లాడ్జ్‌లో ఒక బాలికపై అత్యాచారానికి పాల్పడ్డడు ఆ కీచక జవాన్. ఆర్మీ జవాన్‌గా పనిచేస్తున్న శ్రీధరన్ ఒక బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. 2017లో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించి సుదీర్ఘకాలంగా పోలీసులు అనేక రకాల ఆధారాలు సేకరించారు. 2017 లోనే రిటైర్డ్ అయిన ఆర్మీ జవాన్ శ్రీధరన్ స్థానికంగా ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఈ తరుణంలోనే ఒక మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టి కేసులో రిటైర్డ్ ఆర్మీ జవాన్‌ను మార్కెట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుపై గతంలోనే చార్జిషీట్ దాఖలు చేసిన పోలీసులు సంబంధిత ఆధారాలను సేకరించి జావాన్‌కు శిక్షపడేలా చర్యలు తీసుకున్నారు. ఒక బాలికను లాడ్జిలోకి తీసుకెళ్లి ఆమెపై అత్యాచారం చేసి ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. లాడ్జి నుండి బయటికి వచ్చిన బాలిక నేరుగా మార్కెట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. మార్కెట్ పోలీసులకు జరిగిన విషయం మొత్తం చెప్పటంతో ఆర్మీ జవాన్ శ్రీధరన్‌పై అప్పటి మార్కెట్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. దాదాపు ఏడు సంవత్సరాల తర్వాత పోలీసులు అన్ని ఆధారాలను కోర్ట్‌కు పగడ్బందీగా సమర్పించడంతో రిటైర్డ్ ఆర్మీ జవాన్ శ్రీధరన్‌కు 20 ఏళ్లపాటు జైలు శిక్ష విధించింది స్పెషల్ కోర్టు. ఈ సంఘటనతో పలు మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా న్యాయస్థానాలు త్వరితగతిని పెండింగ్లో ఉన్న కేసులను కూడా పరిష్కరించాలని కోరుతున్నారు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ఉండాలంటే ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# తెలుగు రాష్ట్రాలకు అదిరిపోయే న్యూస్



హైదరాబాద్ : బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది.. దీని ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనావేసింది.. ఉత్తర ఒడిశా తీరం సమీపంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణశాఖ వెల్లడిచింది. దీని ప్రభావంతో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ మేరకు వాతావరణ శాఖ ప్రకటన విడుదల చేసింది. శనివారం, ఆదివారం 15 జిల్లాల్లో బలమైన గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడిచింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్,వనపర్తి, నారాయణపేట, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్ లోనూ తేలికిపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఇప్పటికే.. హైదరాబాద్‌లో కూడా తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమై ఉంది.. రాత్రి 7 తర్వాత నగరంలో భారీ వాన కురిసే ఛాన్స్ ఉంది.. ఈ నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచించింది.అల్పపీడనం, రుతుపవనాలు చురుగ్గా మారడంతో ఉత్తర కోస్తాకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణశాఖ.. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల సూచనలు చేశారు. రానున్న రెండు రోజులు ఏపీలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ చెబుతుంది.

## ఆర్టీసీ కళాబృందం లక్ష్మే లక్ష్యంపై ప్రదర్శన..



**వేములవాడ, జూన్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ ఆర్టీసీ డిపో యందు కరీంనగర్ రీజినల్ వేంనేజర్ ఆదేశానుసారం, డిపో వేంనేజర్ ఆధ్వర్యంలో లక్ష్మే లక్ష్యం కార్యక్రమం పై ఆర్టీసీ కళాబృందంచే ఆటపాటలతో డ్రైవరు కండక్టర్లను ఉత్తేజింపజేసినారు.వేములవాడ బస్టాండ్ యందు కూడా ప్రయాణికులను ఉద్దేశించి బస్సులో ప్రయాణం చేయుచున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై, మహాలక్ష్మి పథకం ఏర్పడిన నాటి నుండి బస్సులలో మహాలక్ష్ములు ఎక్కువగా ప్రయాణం చేయుచున్న సందర్భాలలో సెల్ ఫోనులు బ్యాగులు దొంగిలించబడడం లాంటి పరిస్థితులపైన ఆటపాటలతో ప్రయాణికులను ఆకట్టుకున్నారు . ఈ కార్యక్రమం నందు వేములవాడ డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ ఏం ఎఫ్ శ్రీరామ్ చందర్ టీ ఐ టు సత్యనారాయణ పి ఆర్వో శ్రీనివాస్ మరియు కళాబృందం ఇంచార్జ్ కమల మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ జోనల్ ప్లాస్టిక్ అవేరేనెస్ ఛైర్మెన్ రాపెల్లి శ్రీధర్ కి డాక్టర్ అవార్డు..



**వేములవాడ, జూన్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):** కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నగరం లో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నిర్వహించిన అవార్డు వేడుక లో వేములవాడ కు చెందిన లయన్స్ క్లబ్ జోనల్ ప్లాస్టిక్ అవేరేనెస్ ఛైర్మెన్ రాపెల్లి శ్రీధర్ కి గౌరవ డాక్టర్ అవార్డు ప్రదానం చేయడం జరిగింది ,ఇట్టి సందర్బంగా సంస్థ లో శ్రీధర్ చేస్తున్న సమాజ సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం జరిగింది అని తెలియజేసారు ముందు ముందు మరెన్నో సేవలు చేస్తారని ఆశించారు,వారు ఇన్ని రోజుల నుండి చేసిన సేవలను గుర్తు చేస్తూ గత 10 సంవత్సరాలు నుండి శివదిక్ష అన్నదాన సత్రం నిర్వహిస్తూ మరియు కరోనా సమయం లో చేసిన సేవలు మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షులు గా చేసిన సేవలను గుర్తించి అవార్డు ఇస్తున్నట్లు ప్రకటించారు,ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ ఛైర్మెన్ వి.బాబు విజయ్, యూనివర్సిటీ ఫౌండర్ డి ఆర్.కె ఏ మనోకరణ్ మాజీ ఎమ్మెల్యే ,ఏ.పీ స్టేట్ రిటైర్డ్ అసిస్టెంట్ జడ్జి హరిదాస్ , కర్ణాటక స్టేట్ బీజేపీ ప్రెసిడెంట్ నితీష్ శరణ మరియు బెంగళూరు పురపాలక ఛైర్మెన్ మరియు (వేములవాడ నుండి వెళ్లిన శివ దిక్ష ట్రస్ట్ సత్రం ఇంచార్జి గుంటి కనుకయ్య,, నీలూరి బంద చందు స్వామి),తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓ ఆఫీస్ ను ముట్టడించిన ఏబీవీపీ నాయకులు..



**వేములవాడ, జూన్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):**ప్రైవేటు విద్యా సంస్థలకు తొత్తులుగా వ్యవహరిస్తూ, అవినీతికి పాల్పడుతున్న విద్యాశాఖ అధికారులపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారలేని రంజిత్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలను గాలికి వదిలి, ప్రైవేటు పాఠశాల కొమ్ముకాస్తున్నారని ఆరోపిస్తూ ఏబీవీపీ నాయకులతో కలిసి ఆయన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించి, ఫ్లకార్డులతో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. డీఈవో తమ డిమాండ్లను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా 30కి పైగా ప్రైవేటు పాఠశాలలు కొనసాగుతున్నాయని వెంటనే ప్రైవేటు పాఠశాలల దోపిడిని అరికట్టని ఎడల ఉద్యమాన్ని ఉధృతం చేసి, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నాగరాజు, టేకు మధు, గణేష్, గిరిధర్, నరేష్, రాజు, రాము, శివ, అజయ్, సతీష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికే బాలసభ..



**జమ్మికుంట, జూన్ 29( మన వార్త ప్రతినిధి):** కొత్తపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో జరిగిన బాలసభ సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.తెలంగాణ ప్రభుత్వము విద్యాశాఖ విద్యార్థులను సాంస్కృతికంగా సాహిత్య పరంగా అభివృద్ధిపరిచేందుకై ప్రతినెల నాలుగవ శనివారము 'నో బ్యాగు డే'ను నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధి కొత్తపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులుచేసిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టున్నాయి.ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ఉన్న సృజణాత్మకత శక్తులను,నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమము ఉపకరిస్తుందని విద్యార్థిని విద్యార్థులు బాలసభను ఉపయోగించుకొని చక్కటి సాంస్కృతిక నిర్వహించాలని కవితలు, గేయాలు వినిపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, రమేష్, అవినాష్,ఐలయ్య , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త సాదక్ పాషకు సన్మానం



**గజ్వేల్ జూన్ 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం సామాజిక కార్యకర్త సాదక్ పాషా జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సర్దార్ ఖాన్,నక్క రాములు ఆధ్వర్యంలో సాదక్ పాషా ను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ సాదక్ పాషా సమాజ సేవలో తనవంతు పాత్ర పోషిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సాదక్ పాషా కు చిరు సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో నాగయ్య,గణేష్,శ్రవణ్, అంజద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

## ములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు ధర్నా..



**వేములవాడ, జూన్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రాజన్న కోడెల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని శనివారం బిజెపి ఆద్వర్యంలో ఈవో కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. దేవాదాయ శాఖ మొండి వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు. కాపాడాలి కాపాడాలి హిందువుల, రాజన్న భక్తుల మనోభావాలు బిజెపి పట్టణ అధ్యక్షుడు సంతోష్ బాబు అన్నారు. అధికారులు నిర్లక్ష్య వైఖరితోనే కోడెలు మృత్యువాత పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రధాన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం –విద్యాభివృద్ధికి కృషి చేద్దామని పిలుపు



**జహీరాబాద్, జూన్ 29( మన వార్త ప్రతినిధి):** స్కూల్ అసిస్టెంట్ పదోన్నతితో వచ్చి ప్రధాన ఉపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన రామ్ తీర్థ్ నర్సింలు కు తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నం. 5 లో ఎస్జీటీ గా రామ్ తీర్థ్ నర్సింలు ఇంత వరకు విధులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీ లలో భాగంగా, నర్సింలు యుపిఎస్ ఉర్దూ మీడియం రైల్వే కాలనీ జహీరాబాద్ కు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు నర్సింలు కు, అంతకు ముందు ఇంచార్జీ హెచ్ఎం గా ఉన్న యండి రఫీఖ్ హుస్సేన్ కు, బదిలీ పై వెలుతున్న అతియా బేగం కు తోటి ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది పూల మాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం రామ్ తీర్థ్ నర్సింలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు ఉంటారని, వారి ఉన్నత విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల మంతా సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం కార్యక్రమం..



**వేములవాడ, జూన్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ ఎజెండాలో పొందుపరిచిన అంశాలను పాలకవర్గ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులతో చర్చించి అన్ని అంశాలను ఆమోదం చేయనైనది అని మున్సిపల్ చైర్ పర్సన్ తెలియజేశారు,సమావేశంలో భాగంగా నిరుపేదలకు దహన సంస్కారాలు భారం కాకూడదని కేవలం 101 రూపాయలతో దహన సంస్కారాలు కు అవసరమయ్యే వైకుంఠ రథం,కట్టెలు,డీజిల్ మరియు నీటి సరఫరాను 101 రూపాయలకే మూల వాగులోని వైకుంఠధామంలో అందించాలని సమావేశంలో తీర్మానం చేయనైనది,మరియు మున్సిపల్ చైర్ పర్సన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి విన్నవిస్తూ గత ప్రభుత్వంలో ప్రతినెల మున్సిపాలిటీ కి పట్టణ ప్రగతి నిధులు వచ్చేవి అని ఇప్పుడు కూడా ప్రతినెల నిధులు వచ్చేలా చూడాలి అని శ్యామ కుంట లో మూడు కోట్ల రూపాయలతో నిర్మించిన వెజిటేబుల్ మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చొరవ తీసుకోవాలని అదేవిధంగా గతంలో శాంక్షన్ అయిన అభివృద్ధి పనుల ను వేగవంతం చేయాలి అని పట్టణంలో పలు అభివృద్ధి పనులు రోడ్లు గాని డ్రైనేజీలు గురించి మరియు ఇతర అభివృద్ధి పనుల గురించి ప్రభుత్వం నుండి దాదాపు 10 కోట్ల నిధులు మంజూరు అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు,వేములవాడ సమగ్ర అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం తరఫున ఎమ్మెల్యే కి సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామని వారన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు చెప్పిన సూచనలను పరిగణలోకి తీసుకొని ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకవచ్చి మున్సిపల్ కు అన్ని రకాలు సహాయ సహకారాలు అందిస్తూ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్,వైస్ చైర్మన్ బింగి మహేష్ , పాలకవర్గ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులు, డి ఈ .తిరుపతి ఏ ఈ లు నరసింహస్వామి,నర్మద,మున్సిపల్ అధికారులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటు చేయాలని బిజెవైఎం తహాశీల్దారు కు వినతి



**జహీరాబాద్, జూన్29 (మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ లో ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటు చెయ్యాలని బిజెవైఎం జహీరాబాద్ కమిటి సభ్యులు తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. జహీరాబాద్ ప్రాంతంలో సుమారు వందకు దగ్గర భారీ, చిన్నతరహా పరిశ్రమలు ఉన్నాయని, కానీ ఇక్కడ ప్రభుత్వ ఐటిఐ లేకపోవడం శోచనీయమని అన్నారు. ప్రైవేట్ ఐటిఐ లో చదవడం వలన విద్యార్థులు ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు ఉన్నత చదువులు చదివించ లేక, తమ పిల్లలకు స్థానిక పరిశ్రమల్లో ఉపాధి ఆశతో ఇక్కడి ప్రైవేట్ ఐటిఐ లలో చేర్చితే, అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని తహాశీల్దారు కు మొర పెట్టుకున్నారు. పేద ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజివైఎం పట్టణ అధ్యక్షులు బస్వరాజు నాయకులు సుధీర్ భంఢారి, భక్కయ్య గుప్త, శ్రవణ్ కుమార్ తదితరలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, జూన్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):**వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ రూరల్, అర్బన్ మండలాల అర్హులైన 208 మందికి కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమనికి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై చెక్కులను మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి తో కలసి పంపిణీ చేశారు. మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఎన్నికల కోడ్ వల్ల కాస్త ఆలస్యమైందని అన్నారు.ప్రభుత్వం సామాజిక బాధ్యతగా నిరుపేద బిడ్డలకు వివాహం జరిగినప్పుడు ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా కళ్యాణ లక్ష్మి తోడ్పాటునందిస్తాయన్నారు.సంక్షేమానికి ఈ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. మహిళా తల్లులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు.గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇండ్లు లేని వారికి త్వరలోనే వాటి నిర్మాణానికి బీసీలకు ఐదు లక్షలు ఇతరులకు ఆరు లక్షల ఇవ్వడం జరుగుతుందన్నారు. వేములవాడ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు కాబడి ఉన్నాయన్నారు.ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం రెండు కూడా కొనసాగిస్తామన్నారు.ప్రజా ప్రభుత్వంలో మెరుగైన పాలన ప్రజలకు అందిస్తామన్నారు..

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కోసం ఎదురు చూపు..



**జమ్మికుంట, జూన్ 29( మన వార్త ప్రతినిధి):** కళ్యాణలక్ష్మి పథకం తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద యువతుల వివాహాల కోసం రూ 100116 చొప్పున ఆర్థిక సాయం అందించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది.రాజకీయ నాయకుల మధ్య కొరవడిన సమన్వయ మూలంగా షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను సంవత్సర కాలంగాపంపిణీ చేయకుండా జాప్యం చేయడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.హుజరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండల కేంద్రంలో వివాహం చేసుకున్న యువతులు సంబందించిన ధ్రువపత్రాలతో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి కి దరఖాస్తు చేసుకొని యాదాది నర్ధం గడుస్తున్నా ఇప్పటికీ రాజకీయ నాయకులు గానీ, అధికారులు గాని పంపిణీ చేయకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. గత కొద్ది మాసాలుగా లబ్ధిదారులు. చెక్కుల కోసం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నప్పటికీ ఉన్నత అధికారుల నుంచి ఆదేశాలు రాలేదని ఆ చెక్కుల అందువల్లనే నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు. తాసిల్దార్ కార్యాలయం కు 129 చెక్కులు వచ్చి ఉన్నాయని, అధికారులు ఆదేశాలు ఇవ్వడంతోనే వాటిని పంపిణీ చేస్తామని తాసిల్దార్ సిబ్బంది తెలిపారు. కాగా లబ్ధిదారులు మాత్రం చెక్కులు రాకపోవడంతో అవి ఎక్కడ గడువు ముగిసిపోతుందని ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి లబ్ధిదారులకు సకాలంలో చెక్కులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**గజ్వేల్ జూన్ 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహారం పంపిణీ శనివారం 363 రోజులకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజూ ఉదయం ప్రభుత్వ దవాఖాన వద్ద రోగులకు వారి బంధువులకు అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుంది అని, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్ నాగేందర్,లయన్ సామా శ్రీధర్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు


## ఉద్యోగులకు బదిలీలు సహజం



**-ఏ సీ పీ పురుషోత్తం రెడ్డి**

**గజ్వేల్ జూన్ 29 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఏసిపి పురుషోత్తం రెడ్డి అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఏసిపి ఆఫీసులో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మంగిడిపల్లి స్వామి శుక్రవారం సిద్దిపేట అండ్ గజ్వేల్ టాస్క్ ఫోర్స్ బదిలీ కావడంతో ఏసిపి పురుషోత్తం రెడ్డి గజ్వేల్ సిఐ సైదా మరియు ఎసిపి అపిస్ పోలీస్ సిబ్బంది తో కలిసి వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా ఎసిపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పని చేసిన చోట ఎలా ఉద్యోగధర్మాన్ని పాటించామనేది ముఖ్యమన్నారు

## అభివృద్ధి కోసం పాలకవర్గం ఆమోదం..



**జమ్మికుంట, జూన్ 29( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి 47 అంశాలను పాలకవర్గం ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ ఛైర్మెన్ రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు అభివృద్ధి పనులతో కూడిన అంశాలను ప్రవేశపెట్టగా మున్సిపల్ పాలకమండలి ఆమోదం తెలిపినట్లు చైర్మన్,కమిషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి వార్డుకు 5లక్షల చూపిన నిధులను కేటియించగా, కౌన్సిల్ ఆమోదం తెలిపిందని ,రుద్రభూమికి 50 లక్షలు కేటాయించగా కౌన్సిల్ ఆమోదం తెలిపిందని రానున్న వర్ష కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులలో ఫాగింగ్ మిషన్ సంబంధించిన సామాన్ల కొనుగోలుకు నిధులు కేటాయించగా కౌన్సిల్ లో పాలకవర్గం ఆమోదం తెలిపిందని ,47 అంశాలతో కూడిన కౌన్సిల్ అంశాలను పాలకవర్గం ఆమోదం తెలిపిందని మున్సిపల్ చైర్మన్,కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ దేశిని స్వప్న కోటి, మేనేజర్ భుపాల్ రెడ్డి, ఏఈ, కౌన్సిలర్లు, సీనియర్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 50 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసే వరకు ఉద్యమం చేస్తాం

**-సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్**




**జహీరాబాద్, జూన్ 29 (మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ లో 50 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేసే వరకు సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్ మహిపాల్ అన్నారు. మహీంద్రా అండ్ మహీంద్రా, మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్ కార్మిక నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిపాల్ పాల్గొని మాట్లాడారు. రోజు రోజుకు జహీరాబాద్ ప్రాతం అభివృద్ధి చెందుతుందని, ప్రత్యేకించి పరిశ్రమలు, కార్మిక వర్గం పెరుగుతున్న సందర్భంగా జహీరాబాద్ ప్రాంతంలో కనీసం 50 పడల ఈఎస్ఐ ఆసుపత్రి అవసరమని అన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో సుమారుగా మూడు వేల మంది ఈఎస్ఐ కార్డు కార్మికుల నుండి, సుమారుగా 25 లక్షల రూపాయల వరకు ఈఎస్ఐ బోర్డు కు వెళుతున్నాయని అన్నారు. కానీ అయినా కనీస సౌకర్యాలు కూడా ఇక్కడున్న ఈఎస్ఐ డిస్పెన్సరీలో లేవని, కావున 50 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో ఆయా యూనియన్ల నాయకులు గణేష్, నరేష్, బాల్ రాజ్, వంశి క్రిష్ణ, ఇస్మాయిల్, తదితరులు ఉన్నారు.

## అహ్మదిపుర్ గ్రామంలో విద్యుత్ షాక్ తో రైతు ఎద్దు మృతి



**గజ్వేల్ జూన్ 29 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో విద్యుత్ షాక్ తో రైతు ఎద్దు మృతి. సంఘటన అహ్మదీపూర్ గ్రామంలో చోటుచేసుకుంది గ్రామ రైతు వాంకాడి పెంటయ్య పొలం దగ్గర విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి. సుమారు 60 వేల రూపాయల నష్టం జరిగినట్లు గ్రామ రైతు వాంకాడి పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎద్దు మృతికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణముంటున్న రైతు వాంకాడి పెంటయ్య. అన్నారు

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరు జనూ గా పదవి విరమణ




**గంభీరావుపేట,జూన్ 29 (మన వార్తా ప్రతినిది)** ముస్తాబాద్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన బంగారు తారాబాయి ఉద్యోగ విరమణ చేయడం జరిగింది. తారాబాయి గత 41 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్యశాఖలో వివిధ పదోన్నతులు పొంది అంకితభావంతో బాధ్యతలు నిర్వహించి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరు CHO గా పదవి విరమణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మరియు సిబ్బంది పోతుగల్ వైద్య సిబ్బంది, లింగన్నపేట సిబ్బంది పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కుట్ర..



**జమ్మికుంట, జూన్ 29( మన వార్త ప్రతినిధి):**పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని బిఆర్ఎస్వి నాయకులు కొమ్ము నరేష్ ధ్వజమెత్తారు.దేశవ్యాప్తంగా సంచలనాత్మకంగా మారిన నీట్ పేపర్ లీకేజీ పై బిఆర్ఎస్వి జమ్మికుంట టౌన్ అధ్యక్షులు కొమ్ము నరేష్ అధ్వర్యంలో నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్వి నాయకులు కొమ్ము నరేష్,హరీష్ వర్మ అప్పని మాట్లాడుతూ 24 లక్షల వైద్య విద్యార్థుల భవిష్యత్తు తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత 20 రోజులుగా విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు ఇతర వామపక్ష విద్యార్థి సంఘాలు అనేక పోరాటాలు చేసిన నిమ్మకు నీరెత్తనటిగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో 70 వేల మంది విద్యార్థుల భవిష్యత్తుతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని కేంద్రంలో పార్లమెంటు సమావేశాలలో ప్రతిపక్ష నేతలకు నీట్ అవకతవకలపై మాట్లాడే అవకాశం కూడా కేంద్ర ప్రభుత్వం కల్పించడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నీట్ అవకతవకులపై మాట్లాడితే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు మెదపకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అధికారంలోకి రావడం కోసం అనేక వాగ్దానాలు చేసి నిరుద్యోగులను, విద్యార్థులను ఉసిగొలిపి అధికార అందలం ఎక్కిన తర్వాత విద్యార్థులను నిరుద్యోగులను ఉద్యోగులను విస్మరించిన రేవంత్ రెడ్డికి త్వరలోనే తగు బుద్ధి చెప్తారని, ఇప్పటికైనా నీట్ విద్యార్థుల పక్షాన నిలబడి ఈ రాష్ట్రంలోనే ప్రవేశ పరీక్షలు నిర్వహించే విధంగా సుప్రీంకోర్టును ముఖ్యమంత్రి కోరాలని డిమాండ్ చేశారు.లేనియెడల రాబోయే రోజులలో విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను ఏకం చేసుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని, రాష్ట్రంలో కేంద్ర మంత్రులుగా చెలామణి అవుతున్న బండి సంజయ్, కిషన్ రెడ్డి ఎందుకు నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే దిశగా పోరాటం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. అధికార దాహం కోసం పరితపించే మంత్రులను భవిష్యత్తులో రోడ్లమీద తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు రాపర్తి అరవింద్ గౌడ్, చింతల కౌశిక్, పర్లపెల్లి శ్రీనివాస్, పాతకలా అజయ్, పాకాని రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కోర్టు స్థలం కబ్జా చేస్తే ఊరుకోం



**– బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పండరి**

**గజ్వేల్ జూన్ 29 (మన వార్త ప్రతినిధి జీ మురళి )**సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని కోర్టు ఆవరణ లో. బార్కౌన్సిల్ ఆధ్వర్యంలో. మీడియా సమావేశం నిర్వహించిన.బార్ కౌన్సిల్ అధ్యక్షులు. మరియు బార్ కాన్సిల్ సభ్యులు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ2021 లో పట్టణంలో నూతన కోర్టు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం. 5 ఎకరాల స్థలం ఇవ్వడం జరిగింది. ఆస్థలం లో నిర్మాణం కూడా జరుతున్నది.ఎటిగడ్డ కిష్ట పూర్ గ్రామానికి చెందిన శశిధర్ రెడ్డి అనే జూనియర్ న్యాయవాది మల్లన్న సాగర్ లో తమ భూమి పోయిందని భూమి కోల్పోయిన పరిస్థితులకు 250 గజాలు చొప్పున ప్లాట్స్ కేటాయించడం జరిగింది రింగ్ రోడ్ దగ్గరలో అదే కోర్టు ఆవరణలో కేటాయించారని శశిధర్ రెడ్డి అనే వ్యక్తి కోర్టు స్థలాన్ని ఆక్రమించి కోర్టు కోసం శంకుస్థాపన చేసిన బోర్డును సైతం జెసిబి సహాయంతో తీసివేసి హద్దులను జరిపేసి కబ్జా చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బార్ కౌన్సిల్ సభ్యులు అందరూ వెళ్లి ఈ స్థలము కోర్టుకు సంబంధించినది కాబట్టి ఇక్కడ నిర్మాణం చేపట్టడానికి వీల్లేదు నువ్వు అని చెప్పే అతని అనడంతో శివకుమార్ అనే దళిత అడ్వకేట్ ను కులం పేరుతో దూషించి నానా మాటలు అని భౌతిక దాడులకు పాల్పడి ఉన్న శశిధర్ రెడ్డిని బార్ కౌన్సిల్ తీర్మానం ఏకగ్రీవ తీర్మానం మేరకు గజ్వేల్ బార్ కౌన్సిల్లో సస్పెండ్ చేయడం జరిగింది అనంతరం పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా బార్ కౌన్సిల్ సభ్యులు ఫిర్యాదు కూడా చేయడం జరిగింది అట్టి స్థలాన్ని కోటి శంకు శంకుస్థాపన కోసం హైకోర్టు జడ్జిలు సైతం వచ్చి శంకుస్థాపన చేశారు తర్వాత కోర్టు స్థలం కబ్జా అవుతుందని చెప్పి తెలియడంతో జిల్లా జడ్జి రెండుసార్లు స్థలాన్ని విజిట్ చేయడం జరిగింది. అయినా శశిధర్ రెడ్డి అనే వ్యక్తి నాదే జాగా అని ఇప్పటివరకు పోరాడుతున్నాడు కానీ అతనికి ఎక్కడా కూడా ప్రొసీడింగ్ ఆర్డర్స్ లేవు 2021 లో కోర్టుకు స్థలం కేటాయించారు 2023లో అతనికి స్థలం కేటాయించిన పత్రాలు చూపిస్తున్నాడు కానీ ఇది ఏది నిజం కాదు అని ప్రభుత్వం కోర్టు 5 గ్రాముల స్థలాన్ని కేటాయించడం జరిగిందని రిజిస్ట్రేషన్ పత్రాలతో ఉన్నట్లు బార్ కౌన్సిల్ న్యాయవాదులు తెలిపారు అతనిపై వెంటనే కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అలాగే బాధితుడైన అడ్వకేట్ శివకుమార్ పై దాడి చేసిన సందర్భంగా అలాగే కులం పేరు దూషించిన సందర్భంగా కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ బార్ కౌన్సిల్ అసోసియేషన్ న్యాయవాదులు పార్థసారథి అశోక్ రెడ్డి గోపాలరావు టీ ప్రకాష్ రమణ నరేష్ చారి సుదర్శన్ కరుణాకర్ కనకయ్య ఎన్నెల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు

## బేకరీలో కుళ్ళిన కేకులు విక్రయించడంతో జరిమానా




**గజ్వేల్ జూన్ 29 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల్లో గల అయ్యంగారి బేకరీ లో కుళ్ళిన కేకులు విక్రయిస్తుండాడని సమాచారం రావడంతో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య ఆదేశాల మేరకు ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టాలని ఆదేశానించారు ప్రజ్ఞాపూర్.అయ్యంగారి బేకరీలో తనిఖీలు చేయగా కుళ్ళిన కేకులు ఎక్స్పైరీ డేట్ అయిపోయి ఉన్నవి కూల్ డ్రింక్స్ గుర్తించి వాటిని చెత్త వాహనంలో వేసి పదివేలు జరిమానా విధించడం జరిగినది. ఇక పై పట్టణంలో హోటళ్లలో, బేకరీలలో ఇంకా ఆహార పదార్థాలు లభించే అని సంబంధిత వాటిలలో పరిశుభ్రత పాటించకపోయిన అట్టి వాటిపై 2019 మున్సిపల్ చట్ట ప్రకారం కఠిన చర్యలు గైకొనబడును అని కమీషనర్ తెలియజేసారు.

## మంచిర్యాల జిల్లా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు బాలాజీ సేవలు అభినందనీయం



స్వచ్ఛంద సంస్థలకు సైతం ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారు. లైన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం చేస్తూ పేదల ఆకలి కూడా తీర్చడంలో ఆయన ముందు ఉన్నారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ కై మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి వాటి సంరక్షణ కూడా చర్యలు తీసుకోవడంలో కూడా ముందున్నాడు. పర్యావరణ పరిరక్షణ తోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని మొక్కలే మానవాళి మనుగడ అని కూడా ప్రచారం చేస్తున్నారు.ఒక సంవత్సర కాలంగా లైన్స్ క్లబ్ మంచిర్యాల పట్టణ అధ్యక్షుడుగా ఆయన అందించిన సేవలు అటు లైన్స్ క్లబ్ తో పాటు మంచిర్యాల వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఆయనను అభినందిస్తూ పనితీరును ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా అరసవెల్లి బాలాజీ మాట్లాడుతూ మనిషి జన్మ అనేది ఒక్కసారే ఉంటుందని ఆ జన్మకు సార్ధకత ఉండాలంటే సంపాదించుకున్న దాంట్లో కొంత ప్రజల సేవకు వినియోగించాలని తెలిపారు. లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా సహచరులు అందించిన సహకారం ప్రోత్సహంతోనే అనేక సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు . గత అక్టోబర్ 29న లైన్స్ క్లబ్ స్వర్ణోత్సవాల సందర్భంగా నిత్యాన్న దానం ప్రారంభించి కొనసాగిస్తున్నానని తెలిపారు. లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా పదవి కట్టబెట్టిన క్లబ్బు సభ్యులందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాహితమే ధ్యేయంగా సేవా కార్యక్రమాలే ఆదర్శంగా ఇతరపనిచేస్తున్నానని చెప్పారు.

**మంచిర్యాల జూన్ 29 (మన వార్త ప్రతినిధి)**మంచిర్యాల పట్టణ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు అరసవెల్లి బాలాజీ ప్రజా శ్రేయస్సు కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని చెప్పవచ్చు . గత సంవత్సర కాలంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా ప్రజాహితవే ధ్యేయంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ క్లబ్ సభ్యులతో పాటు

## దుర్వాసనతో కేశవపట్నం స్వాగతం పలుకుతుంది



**శంకరపట్నం,జూన్ 29(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలోని కేశవపట్నం దుర్వాసనతో స్వాగతం పలుకుతోంది.మండల కేంద్రంలోని కొందరు వ్యాపారస్తులు చికెన్ వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు,వాటర్ బాటిళ్లు,వ్యర్ధాలను తీసుకువచ్చి బ్రిడ్జి పక్కన పడేస్తున్నారు. దీంతో అవి కుళ్ళి దుర్వాసన వస్తుంది.ఆ మార్గంలో ప్రయాణించే వాహనాదారులు పాదచారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు అటువైపు రాకపోలు సాగిస్తున్నాయి.దీంతో దుర్వాసన వెదజల్లుతోందని, ముక్కు మూసుకొని పోతున్నామని వాహనదారులు వాపోతున్నారు.ఇప్పటికైనా గ్రామపంచాయతీ, అధికారులు స్పందించి,, నిర్మానుష్య ప్రదేశంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి ఇలాంటి వ్యర్థాలు అక్కడే వేయాలని. రహదారి పక్కన వేయకూడదని వాహనదారులు పేర్కొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం..



**గంభీరావుపేట ,జూన్ 29 (మన వార్తా ప్రతినిధి)** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.విజయలక్ష్మి తెలిపారు. కంప్యూటర్ సైన్స్ -2, కామర్స్ -1, హిస్టరీ-1 సబ్జెక్టుల్లో పీజీ 55 శాతం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పీహెచ్ డి , నెట్, సెట్ మరియు బోధన అనుభవం ఉన్న వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు బుధవారం 03-07-2024 సాయంత్రం 4 గంటల లోపు అప్లికేషన్స్ కళాశాలలో ఇవ్వగలరని తెలిపారు. ఎంపిక ప్రక్రియ గురువారం 04-07-2024 ప్రభుత్వ డిగ్రీ కళాశాల(సిరిసిల్ల) లో ఉదయం 10:00 గంటలకు నిర్వహించబడును.

## బాట కోసం అమర్చిన పైపులను తొలగించిన వ్యక్తి



**శంకరపట్నం,జూన్ 29(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి శనివారం కన్నాపూర్ చెరువు మత్తడి పైపులను జెసిబి సహాయం తో తొలగించి వేరే చోటుకు తరలించాడు.కన్నాపూర్ గ్రామ శివారులో ప్రజలు వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేందుకు అమర్చుకున్న పైపులను తొలగించాడు.కాగా వర్షాకాలంలో మత్తడి దూకుతుంటే రాకపోకలు సాగేవి కాదు దీంతో రైతులు మత్తడి వద్ద పైపులు వేసి పైన మట్టి పోసి రోడ్డు వేశారు.దీంతో ప్రజలకు ఇబ్బందులు తీరాయి. ఓ వ్యక్తి మాత్రం జెసిబితో పైపులు తొలగించి ట్రాక్టర్ తో వేరే ప్రాంతానికి తరలించడం వివాదాన్ని రేకెత్తించింది.

## రైతు భరోసా పథకం ప్రతి రైతుకు అందించాలి



**-సొసైటీ చైర్మన్ మండేహనుమంతరావు**

**భద్రాద్రి కొత్తగూడెం , జూన్ 29 (మన వార్త ప్రతినిధి ఫాల్గుణ)**

ప్రాథమికవ్యవసాయ సహకార సంఘం లి., కొత్తగూడెం కార్యాలయం నందు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకం పై రైతులయొక్క సూచనలు మరియు సలహాల నిమిత్తం ప్రత్యేక మహాజన సభ సమావేశం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేయటం జరిగినది. ఈ మహాజన సభసమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి(%ణూూ%) బాబు రావు మాట్లడతూ, జిల్లా లోని రైతుల నుండి రైతు భరోసా పథకం పై అభిప్రాయలు సెకరించి అట్టి అభిప్రాయలను ప్రభుత్వం నకు పంపుతామని కావున రైతులు "రైతు భరోసా పథకమ్ పై సూచనలు మరియు సలహాలు తెలియజేయాలని కొరినారు, సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు గారు మాట్లాడతూ, రైతు భరోసా పథకం పై రైతుల సలహాలను రికార్డు చేసి ప్రభుత్వం నకు పంపుతామని రైతుల యొక్క అభిప్రాయలను గౌరవీస్తామని, అర్హత కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా పథకం వర్తింప చేయాలని తెలియజేసారు, ఈ ప్రత్యేక మహాజన సభలో సొసైటి డైరెక్టరు,రైతులు తెలియజేసిన అభిప్రాయలను రికార్డు చేసి ప్రభుత్వం నకు పంపిచటం జరుగుతుంది. ఈ సంధర్భంగా ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఆదర్శ రైతులు అయిన వేల్పుల మల్లేష్, తాళ్లూరి పాపారావు, గొట్టిపాటి వెంకటేశ్వర్లు ను సొసైటి తరుపున సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావుఘనంగా శాలువాలతో సన్మానించినారు, ఆదర్శ రైతుల వ్యవసాయం లో అవలభించే పధతులను రైతులకు వివరిస్తూ, వారి యొక్క అనుభవాలను ఇతర రైతులతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి(%ణూూ%) వి బాబు రావు, అధనపు వ్యవసాయ సంచాలకులు(%ూణూ%) డి రమేష్, సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, మానిటరింగ్ అధికారి జే. సోమయ్య, డిసిసిబ్యాంకు కొత్తగూడెం మేనేజర్ ఇ శాంతిరాగమయి, చుంచుపల్లి మండల అగ్రికల్చర్ అధికారి(%ూూ%) బి రాజేశ్వరరి, సుజాతనగర్ మండల అగ్రికల్చర్ అధికారి(%ూూ%) నర్మధ, కొత్తగూడెం మండల అగ్రికల్చర్ అధికారి(%ూూ%) బి గోపాల రావు, %జుశ ూవీజ% చైర్మన్ భూక్య రాంబాబు, సొసైటి డైరెక్టర్లు వేల్పుల మల్లేష్, బండి అమృతరావు, తీట్ల విజయకూమారి, పోటు వెంకటేశ్వర రావు, చంద్రగిరి శ్రీనివాస్ రావు, కంటేం సత్యనారాయణ, సొసైటి సెక్రటరి పండ్ల సారయ్య, ఆదర్శ రైతులు తాళ్లూరి పాపారావు, గొట్టి పాటి వెంకటేశ్వర్లు, రైతులు దర్మరాజుల శ్రీహరి, మడిపల్లి శ్రీనివాస్. తాళ్లురి ధర్మరావు, కోమారి రవీంధర్, కోటేష్, ఇంటూరి జనార్ధన్ రావు, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గోన్నారు.

## టీ20 వరల్డ్ కప్ లో భారత్ గెలుపుతో

## అంబరాన్ని అంటిన సంబరాలు




**మన వార్త** :టీ 20 వరల్డ్ కప్ లో దక్షిణాఫ్రికా తో భారత్ తలపడిన ఫైనల్ లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో చిరస్థాయి విజయం సాధించిన భారత్. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. సౌత్ ఆఫ్రికాను 8 వికెట్లకు 169 పరుగుల వద్ద భారత్ కట్టడి చేసి 7 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ త్వర త్వరగా వికెట్లు కోల్పోయినప్పటికీ విరాట్ కోహ్లీ అద్భుతమైన 76 బ్యాటింగ్ ప్రతిభతో 176 చేయగలిగింది. లక్ష చేదనలో బ్యాటింగ్కు దిగిన దక్షిణాఫ్రికా మొదట చక్కటి బ్యాటింగ్ చేసినప్పటికీ చివర్లో భారత్ బౌలింగ్ కు తలవంచక తప్పలేదు. ముఖ్యంగా భారత్ గెలుపులో ఫాస్ట్ బౌలర్ల ప్రతిభ ఆమోహం. భారత్ గెలుపుతో అంబరాన్ని అంటిన సంబరాలు.

## మామూళ్ల మత్తులో ముత్తంగి ఈవో?



**-యదేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు.**

**-జిల్లా అధికారులకు అవినీతి మచ్చ?**

**పటాన్చెరువు జూన్ 29 (మన వార్త ప్రతినిధి డి.రాము):**ముత్తంగి గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి, పంచాయతీ కార్యదర్శి అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నాడనే స్థానికుల వాదనకు ఇక్కడ పరిస్థితులు ఊతమిస్తున్నాయి, ముత్తంగి జాతీయ రహదారిని అనుకుని నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయన్న విషయంలో ఫిర్యాదులు వెలువెత్తినా పంచాయతీ కార్యదర్శి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందని స్థానికులు అన్నారు.ముత్తంగి పంచాయతీ కార్యదర్శి చేస్తున్న



అవినీతిలో జిల్లా అధికారులకు సైతం వాటా ఉంటుందని అందువలన జిల్లా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తుల వాదన, ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు తమపై వినపడుతున్న అపవాదు విషయంలో వివరణ ఇచ్చే ప్రయత్నం చేయాలని లేదంటే జిల్లా అధికారులకు సైతం అవినీతి మచ్చ చిరస్థాయిగా నిలిచిపోతుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## రైతు భరోసా వెంటనే అమలు చేయాలి - బట్టు అంజిరెడ్డి



**-రైతులకు ఆర్థిక భరోసా కల్పించాలి**

**-బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో రైతులకు మేలు**

**గజ్వేల్ జూన్ 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంనే రైతు భరోసాగా పేరుమార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రయత్నం చేస్తుందని, ఇంతవరకు తెలంగాణలో ఏరైతుకు కూడా ఆర్థికసాయం అందించలేదని బట్టు అంజిరెడ్డి అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని రైతువేదిక లో నిర్వహించిన రైతుసమావేశంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుబందును సకాలంలో ఇచ్చి రైతులను ఆర్థికంగా అదుకున్నామని,ఇప్పటి ప్రభుత్వం రైతులను విస్మరించిందని ఆయన ఆరోపించారు. వ్యవసాయాన్ని విస్తరిస్తేనే సమాజంలో ప్రజలందరికీ ఉపాధి దొరుకుతుందని,తద్వారా ప్రభుత్వనికి కూడా ఆదాయం పెరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో రైతుభీమా పథకంద్వారా తెలంగాణలో ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నామని, ఇప్పటి ప్రభుత్వం రైతుబీమా పథకంను కొనసాగిస్తారా,లేదా అనేది స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత..




**వేములవాడ, జూన్ 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):**వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామానికి చెందిన చందనం రాములు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు బండి మీదకెళ్లి పడడం తో అతని కాలు పలు చోట్లా విరిగి న నేపధ్యంలో అతని ఆర్థిక పరిస్థితులు మంచిగా లేనందున తోటి చిన్న నాటి స్నేహితులు ఆపదలో ఉన్న సహచర మిత్రుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొని తోడ్పాటునందించిన మిత్రులు తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. చెక్కపల్లి గ్రామంలో వడ్రంగి పనులు చేసుకుంటూ కాలం గడుపుతున్న రాములును విషాద ఛాయలు అలుముకున్నాయి ప్రమాద తీవ్రత ఎక్కువ ఉండడంతో అతని కాలు నాలుగు అక్కల విరగడం తో అతని ఆర్థిక పరిస్థితులు మంచిగా లేనందున ,ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన సహచర మిత్రులు తమ మిత్రుని కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో చిన్న నాటి మిత్రులు అందరూ కలిసి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. శనివారం రాములు చిన్న నాటి స్నేహితులు పొగుల వేణు మంచాల రామ స్వామి బొంగురపు తిరుపతి రెడ్డి పిట్టల రమేష్ దుంపేట మనోహర్ పొన్నం నాగేందర్ పొన్నం మల్లేశం కోడం కనకయ్య బండారి శ్రీధర్ అడ్డిక సంతు పటేల్ వారి ఇంటికి వెళ్లి రూ 21,300 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేసి వారిని పరామర్శించారూ.

## సౌత్ ఆఫ్రికాను ఓడించాలంటే..



ఎన్నో రోజులుగా ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులందరికీ కూడా అలరిస్తూ వచ్చిన టీ20 వరల్డ్ 2024 ఎడిషన్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది అన్న విషయం తెలిసిందే. కాగా మొన్నటికి మొన్న సెమీఫైనల్ మ్యాచ్లు జరగ్గా నేడు ఫైనల్ పోరు జరగబోతుంది. ఆఫ్ఘనిస్తాన్ ను ఓడించి సౌత్ ఆఫ్రికా ఫైనల్లో అడుగుపెడితే.. ఇంగ్లాండ్ లాంటి పటిష్టమైన జట్టును ఓడించి టీమిండియం ఫైనల్ పోరుకు సిద్ధమైంది అన్న విషయం తెలిసిందే. అయితే ఈ రెండు టీమ్స్ కూడా ఒక్క ఓటమి లేకుండా ఈ వరల్డ్ కప్ ఎడిషన్ లో ప్రస్థానాన్ని కొనసాగించి ఫైనల్ వరకు చేరుకున్నాయి. ఇక ఇప్పుడు ఫైనల్ లో ఈ రెండు టీమ్స్ మధ్య ఎలాంటి ఫైట్ జరగబోతుంది అనే విషయంపై అందరిలో ఉత్కంఠ నెలకొంది అని చెప్పాలి. అయితే ఎన్నో రోజుల నుంచి ఇలా ఫైనల్ వరకు చేరుకొని కప్పు మిస్ చేసుకుంటున్న టీమిండియా ఈసారి మాత్రం ఎలాంటి తప్పులు చేయకుండా వరల్డ్ కప్ టైటిల్ ఎగరేసుకుపోవాలని అనుకుంటుంది. ఇలాంటి సమయంలో భారత కెప్టెన్ రోహిత్ శర్మకు కీలకమైన సలహా ఇచ్చాడు క్రికెట్ లెజెండ్ భారత మాజీ ఆటగాడు సౌరబ్ గంగూలీ. తుది పోరులో సఫారీలను చిత్తు చేయాలి అంటే దూకుడు మంత్రం పాటించాల్సిందే అంటూ చెప్పుకొచ్చాడు. సెమీఫైనల్ లో ఇంగ్లాండ్ పై భారత జట్టు అద్భుతంగా ఆడింది. కెప్టెన్ రోహిత్ శర్మ టీమ్ ఇండియాను ముందుకు నడిపించిన విధానం సూపర్. ఇక రోహిత్ శర్మ బ్యాటింగ్ అమోఘం. బ్రిలియంట్ ఇన్నింగ్స్ తో అలరించాడు.

## మార్క్ రమ్ ట్రాక్ రికార్డ్?



ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులు అందరూ కూడా గత కొన్ని రోజుల నుంచి ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. ఎన్నో రోజులుగా ప్రేక్షకులందరికీ అలరిస్తూ వస్తున్న టి20 వరల్డ్ కప్ 2024 ఎడిషన్ ప్రస్తుతం తుది అంకానికి చేరుకుంది.ఎన్నో రోజులుగా మ్యాచ్ లు ఉత్కంఠ భరితంగా సాగుతూ వస్తుండగా ఇక ఇప్పుడు.. నేడు ఫైనల్ మ్యాచ్ జరగబోతుంది అన్న విషయం తెలిసిందే. ఆఫ్గానిస్థాన్ ను ఓడించి సౌత్ ఆఫ్రికా ఇంగ్లాండ్ ను ఓడించి ఫైనల్ లో అడుగుపెట్టాయి. ఈ క్రమంలోని వరల్డ్ కప్ టైటిల్ కోసం నేడు ఫైనల్ పోరులో తలపడేందుకు సిద్ధమవుతున్నాయి అని చెప్పాలి. అయితే 2023 వరల్డ్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్, వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో ఓడిపోయిన భారత జట్టు 2024 టి20 వరల్డ్ కప్ ఫైనల్ ఆడేందుకు సిద్ధమవుతుంది. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో కప్పు గెలవాలని పట్టుదలతో ఉంది. అయితే టీమిండియా ఇప్పటివరకు టి20 వరల్డ్ కప్ ఫైనల్ కు వచ్చి దాదాపు 10 ఏళ్లు పూర్తవుతుంది. 2014లో విరాట్ కోహ్లీ విరోచిత పోరాటంతో అప్పట్లో ఫైనల్ లోకి వచ్చింది. కానీ కప్పు మాత్రం గెలవలేకపోయింది. ఇంకోవైపు సౌత్ ఆఫ్రికా మొట్టమొదటిసారి ఐసీసీ వరల్డ్ కప్ ఫైనల్ కు వచ్చింది అని చెప్పాలి అయితే ఫైనల్ పోరుకి ముందు అటు సౌత్ ఆఫ్రికా కెప్టెన్ మార్క్ రమ్ ట్రాక్ రికార్డు భారత జట్టును భయపెడుతుంది. 2014లో అండర్ 19 వరల్డ్ కప్ గెలిచి సౌత్ ఆఫ్రికా జట్టుకి మొదటి ఐసిసి ట్రోఫీ అందించాడు మార్కరమ్. ఆ టోర్నీలో ఆరు మ్యాచ్లకు గాను ఆరు మ్యాచ్ లలో గెలిచి దక్షిణాఫ్రికా రికార్డు సృష్టించింది.